


# విభారె
## తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 25-06-2025 సంపుటి : 07 సంచిక : 48 పేజీలు : 8 వెల : రూ 1-00


# ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర ఖ4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. నిన్న(సోమవారం) తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు.ఏపీమన వాదనలు వినిపించాలని సూచించారు సీఎం చంద్రబాబు.

**తెలంగాణలో అనుమతి లేని ప్రాజెక్ట్‌లు..**

తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారం...**

రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**మంత్రులకు కీలక సూచనలు..**ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు



మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు.

# నా మాటలు బీజేపీలో చేరడానికి సంకేతం కాదు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇతర దేశాలతో సంబంధాలను బలపరచుకోవడంలో శక్తి, చైతన్యం ప్రదర్శించారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం కాంగ్రెస్‌ను మరోసారి ఇరుకున పెట్టింది. శశిథరూర్ బీజేపీలో చేరనున్నారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. దీనిపై శశిథరూర్ తాజాగా స్పందించారు. తన వ్యాఖ్యలు ప్రధానమంత్రి పార్టీ లో చేరడానికి ఎలాంటి సంకేతము కాదని వివరణ ఇచ్చారు.ఆపరేషన్ సింధూర్ విజయాన్ని వివరిస్తూ అన్ని పార్టీల ఐక్యతను ఆ వ్యాసంలో తాను ప్రస్తావించానని చెప్పారు. ఇతర దేశాలతో సంబంధాలను బలపరుచ కోవడంలో మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని తాను



చెప్పానని, ఇది ఎంత మాత్రం బీజేపీ విదేశాంగ విధానమో, కాంగ్రెస్ విదేశాంగ విధానం గురించో కాదని, భారతదేశ విదేశాంగ విధానం గురించి మాత్రమేనని శశిథరూర్ తెలిపారు. పదకొండేళ్ల క్రితం పార్లమెంటు విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఈ విషయం తాను చెప్పానని గుర్తు చేశారు.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్‌కు వ్యతిరేకంగా మొదలైన దౌత్యయుద్ధంలో భాగంగా ఏర్పాటుచేసిన ఏడు ఎంపీల బృందాల్లో ఒకదానికి శశిథరూర్ నాయకత్వం వహించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన దౌత్య కృషి మన జాతీయ సంకల్పం, ప్రతిభావంతమైన వ్యక్తీకరణకు నిదర్శనంగా నిలిచిందని శశిథరూర్ తన వ్యాసంలో పేర్కొన్నారు. భారతదేశ ధృడ వైఖరిని ప్రపంచానికి చాటిచెప్పిందని తెలిపారు. ప్రధాని శక్తి, డైనమిజాన్ని ప్రశంసించారు.

# రాజకీయాలకు అతీతంగా బోనాలు

## సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం



సికింద్రాబాద్,శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం సికింద్రాబాద్ ఆషాఢ బోనాల జాతర ఉత్సవాలు - 2025 పై హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,స్థానిక కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్ ,మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి,కోట నీలిమ వివిధ విభాగాల అధికారులు,ముఖ్య నేతలు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చరిత్రాత్మకమైన మహిమ గల ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అమ్మవారి సేవ చేసుకుందామని అన్నారు.ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన స్థానికులు సహకారం లేకపోతే విజయవంతం కాదు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఆలయ ఈవో నీ కోరుతున్న ఆలయం లోపల కేబుల్ వైర్ లు కొత్తవి వేసి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.బాకికేడింగ్ జాలి ఏర్పాటు చేయాలి. ఆతిధ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికి తీసి పోరు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిధ్యం ఇవ్వాలి. ఏ ఏ పండగలు ఆయా ఏరియాలలో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి..అవసరమైతే రెండు సార్లు ఇవ్వండి. హైదరాబాద్ మొత్తం ఒకే సారి అయితే కొంత ఇబ్బంది ఉంటుంది.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుంది..భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి..ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగింది. గోల్కొండ ,ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట , లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి. జోగిని వాళ్ళకి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. మాకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత..బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తె ఇబ్బందులు ఉండవని అన్నారు.

# బ్లాక్ బాక్స్ ఊహాగానాలపై కేంద్ర మంత్రి క్లారిటీ



న్యూఢిల్లీ: అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్‌కు బయలు దేరిన ఎయిరిండియా విమానం (ఒఎ171) గాల్లోకి ఎగిరిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలడం పెను విషాదాన్ని నింపింది. విమానంలోని 241 మందితో సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మరుసటి రోజే ఘటనా స్థలిలో డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు కనుగొన్నారు. అయితే బ్లాక్ బాక్స్ విశ్లేషణ కోసం అమెరికా పంపినట్టు తాజాగా ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు.'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోంది' అని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.

# జగన్‌ను డిస్‌క్వాలిఫై చేయాల్సిందే: ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, జూన్ 24: మాజీ సీఎం జగన్ రాజకీయాల్లో ఉండడానికి అనర్హుడని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈరోజు (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఎప్పుడూ డైవర్షన్



పాలిటిక్స్ చేస్తుంటారని మండిపడ్డారు. ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర సూపర్ సక్సెస్ అవడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడని మండిపడ్డారు. ఈ అంశాన్ని డైవర్షన్ చేసేందుకు పరామర్శల పేరుతో నాటకాలాడారని విమర్శించారు. పరామర్శల పేరుతో బల ప్రదర్శన చేశాడని ఫైర్ అయ్యారు. చనిపోయిన సింగయ్య మా పార్టీ వ్యక్తి, మీకేంటి బాధ అని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మానవత్వం ఉంటే ఇప్పటికైనా సింగయ్య ఇంటికి వెళ్లి మాట్లాడి క్షమాపణ చెప్పి ఉండేవారన్నారు. ఆస్తి కోసం చెల్లిని, తల్లిని ఎలా ఇబ్బంది పెట్టారో ప్రతి ఒక్కరూ చూశారని గంటా గుర్తు చేశారు.నేను ఎప్పుడైనా ఇబ్బంది పెట్టానా అంటూ ఇప్పుడు అమాయకంగా మాట్లాడుతున్న జగన్.. నాడు చంద్రబాబుని, పవన్ కళ్యాణ్‌ను ఎలా అడ్డుకున్నారో అందరికీ గుర్తుందన్నారు గంటా. జగన్ మాటలు చూస్తుంటే దెయ్యాల వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. 151 నుంచి 11కు ఎలా పడిపోయామో తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 'జగన్... ఇవి ప్రమాదాలు కాదు.. నువ్వు చేసిన హత్యలు.. ఇలాంటి వ్యక్తులను డిస్‌క్వాలిఫై చేయాలి. అసెంబ్లీకి రాని వ్యక్తి , రాజీనామా చేయాలి' అని గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# అమరావతి అభివృద్ధికి మీ అభిప్రాయం చెప్పండి.. ప్రజలకు సీఆర్డీఏ వినతి

అమరావతి, జూన్ 24: అమరావతి () అభివృద్ధి విషయంలో ప్రజల నుంచి సీఆర్డీఏ సలహాలు, సూచనలు కోరింది. ఏపీ సీఆర్డీఏ విజన్ 2047 పేరుతో ఆన్‌లైన్‌లో ప్రశ్నావళి రూపొందించింది సీఆర్డీఏ. విజన్‌లో అమరావతి ప్రాంత ప్రజలు భాగస్వామ్యులై తమ ఆలోచనలు, సూచనలు ప్రాధాన్యతలు, అభిప్రాయాలు చెప్పాలని విజ్ఞప్తి చేసింది. 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దేశంలోనే అతి పెద్ద ప్రణాళిక ప్రాంతంగా అమరావతి ఉందని



సీఆర్డీఏ వెల్లడించింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాల పరిధిలో విస్తరించినట్లు తెలిపింది.మంగళగిరి, తాడేపల్లి లాంటి పట్టణాలతో పాటు 900 గ్రామాలున్న ప్రాంతమని పేర్కొంది. సీఆర్డీఏ విజన్ 2047పై పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు ఇవ్వాల్సిందిగా ప్రజలను సీఆర్డీఏ అభ్యర్థించింది. కాగా.. ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి రాజధాని నిర్మాణాన్ని సీఆర్డీఏ ద్వారా నోడెల్ ఏజెన్సీగా నిర్మిస్తోంది. అమరావతి నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలకు సంబంధించి ప్రజల నుంచే సూచనలు, సలహాలు కోరేందుకు సీఆర్డీఏ ఓ లింక్‌ను రూపొందించింది. దానికి సంబంధించి ఓ ప్రశ్నావళిని కూడా సిద్ధం చేసింది. విజన్ 2047 ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం అనే విధంగా ప్రశ్నావళిని తయారు చేసింది. అమరావతి నిర్మాణం ఏ విధంగా ఉండాలని, పర్యావరణం ఎలా ఉండాలి వంటి అంశాలపై ప్రశ్నలను సిద్ధం చేసింది.ముందుగా సీఆర్డీఏ ప్రాంతానికి చెందినవారా?.. అనే అంశాన్ని ఓ ప్రశ్నగా ఇచ్చారు. ఆపై ఏపీ రాజధాని ప్రాంతానికి మొదటి మూడు ప్రాధాన్యతలు ఏంటి అంటూ మరో ప్రశ్న సంధించారు. వీటితో పాటు రాజధాని ప్రాంత ఆర్థిక వృద్ధికి వీటిలో ఏ అంశాలు ప్రధానంగా తీసుకోవాలి.. పరిశ్రమల అభివృద్ధా? వ్యవసాయమా? అంటూ రకరకాల ఆప్షన్స్ ఇస్తూ.. పది నుంచి పన్నెండు వరకు ప్రశ్నలను ప్రజలకు సీఆర్డీఏ సంధించింది.

దీనికి సంబంధించిన లింక్‌ను రాష్ట్ర ప్రజలందరికీ కూడా చేరవేసే ప్రక్రియను సీఆర్డీఏ మొదలుపెట్టింది. అమరావతిలో పర్యావరణం, ఆర్థికపరమైన అభివృద్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాల మేరకు ముందుకు వెళ్లాలని సీఆర్డీఏ భావిస్తోంది. గతంలో మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిన తర్వాత బిల్డింగ్‌లకు సంబంధించి ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకున్న విషయం తెలిసిందే.

# సంపాదకీయం

మంగళవారం 25-06-2025

## ఏళ్లలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి

ప్రధాని నరేంద్ర మోదీ 26 మే 2014న ప్రమాణ స్వీకారం చే సినప్పుడు చాలామంది ఆయనను రాజకీయ 'విఘాతకారి'గా చూశారు. పదకొండు సంవత్సరాల తరువాత ఆయన కొత్త భారతీయ ఏకాభిప్రాయానికి రూపశిల్పిగా నిలిచారంటే నిజమైన ప్రగతిశీలవాదులు ఒప్పుకొని తీరవలసిందే. ఆయన చూపించిన ప్రజాపాలనలోని నిర్ణయాత్మకత, పేదలకు గౌరవం, క్షమాపణ లేని జాతీయ వి శ్వాసం వంటి వాటివల్ల ఒకప్పటి అసాధ్యా లు ఇప్పటికి సుసాధ్యమవుతున్నాయని చెప్పాలి. ఈ పదకొండు సంవత్సరాలు కే వలం ఎన్నికల విజయాల చరిత్ర మాత్రమే కాదు ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, దౌ త్యం వంటి విషయాల్లో వ్యవస్థాగత పరివర్తనను ఒక అరుదైన రికార్డుగా ఒప్పుకోక తప్పదు. ఈ మోదీ యుగాన్ని విభిన్నంగా చేసేది సాధించిన దానిద్వారా మాత్రమే కాదు, అధిగమించిన సవాళ్ల స్వభావం ద్వారా కూడా విశ్లేషించవలసి ఉంటుంది. భారతదేశానికి వారసత్వంగా వచ్చిన ఆర్థిక గందరగోళం, లోతైన సంస్థాగత అపనమ్మకం, అంతర్గత తిరుగుబాట్లు, శత్రు సరిహద్దులు, ప్రపంచ మహమ్మారి, దేశంలోని వెలుపల శక్తివంతమైన వర్గాల నుంచి నిరంతర సైద్ధాంతిక ప్రతిఘటనల ను ఎదుర్కొంది. అయినప్పటికీ ప్రతి మలుపులోనూ, ఈ ప్రభుత్వం ఎగవేతతో కాదు స్పష్టత, దృఢ నిశ్చయంతో స్పందించింది. 2013లో భారతదేశం 'ఫ్రాజిల్ ఫై వ్' (టర్కీ, బ్రెజిల్, ఇండియా, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా) ఆర్థిక వ్యవస్థలలో ఒకటి గా ముద్ర సంపాదించుకున్నది. అప్పట్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండింది. పెట్టుబడి సెంటిమెంట్ తక్కువగా ఉండేది. ఒక రకంగా చెప్పాలంటే, నిర్ణయం తీసుకోవ డం దాదాపు స్తంభించి పోయిన పరిస్థితి అది. కానీ, నేడు భారతదేశం అత్యంత వే గంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగిం ది. ప్రపంచ మందగమనాల మధ్య కూడా స్థిరమైన 7%+ వృద్ధిరేటును నమోదు చేస్తున్నది. మన దేశం ఇప్పుడు ప్రపంచంలో ఐద వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2027 నాటికి జపాన్, జర్మనీలనూ మరింతగా అధిగమించడానికీ సిద్ధంగా ఉంది. 2014 నుం చి జీడీపీ రెట్టింపు కంటే ఎక్కువైంది. విదేశీ నిల్వలు 650 బిలియన్ అమెరికన్ డాలర్ల ను దాటాయి. వ్యాపారం చేయడంలో సౌ లభ్యంలో భారతదేశం డజన్ల కొద్దీ ర్యాంకులకు ఎగబాకింది. తయారీ, మౌలిక సదు పాయాలలోకి భారీ మూలధనం ప్రవహించింది. 11ఒకప్పుడు చెదిరిపోయిన పెట్టు బడి ఇంజిన్ మళ్ళీ సజీవంగా ఉంది. ఎం దుకంటే, ప్రజలతోపాటు మార్కెట్‌లోనూ విశ్వాసం పునరుద్ధరణకు నోచుకుంది. ఈ వృద్ధి స్వయంచాలకంగా జరగలేదు. ఇది ఒక రకంగా కఠినమైన, తరచుగా రాజకీయంగా సాహసోపేత నిర్ణయాల ద్వారానే సాధ్యమైనట్టుగా చెప్పాలి. వాటిలో నోట్ల రద్దు, జీఎస్‌టీ, దివాలా, దివాలా స్మృతి (ఇన్సాల్వెన్సీ, బాంక్రప్సీ కోడ్) బ్యాంకింగ్ రంగాన్ని శుభ్ర పరచడం వంటివి ప్రధా నం. వీటి తర్వాత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే దేశం ముందడుగు వేసింది. ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాలు, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండి యా -వంటివి నిర్మాణరంగాన్ని గణనీయ స్థాయిలో వృద్ధిలోకి తీసుకువచ్చాయి. భారతదేశం ఇప్పుడు తన సొంత స్మార్ట్‌ఫోన్‌లను ఉత్పత్తి చేస్తోంది. రక్షణ పరికరా లను ఎగుమతి చేస్తోంది. సెమీకండక్టర్ ప్లాంట్లను ఆకర్షిస్తోంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచంలోనే ఉన్నత స్థితికి చేరుకుంది. ఇది ఇకపై వినియోగ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, బిల్డ ర్ల ఆర్థిక వ్యవస్థగానూ మారుతున్నది. మో దీ పాలనా నమూనా పాత టాప్-డౌన్ పో షక వ్యవస్థను తిరస్కరించింది. బదులుగా, ఇది సంతృప్త డెలివరీ విషయంలో పందెం కాసిందనే చెప్పాలి. ఫలితాలు భారత చరిత్రలో అపూర్వమైనవిగా విశ్లేషకుల ప్రశం సలు పొందాయి. జల్ జీవన్ మిషన్ కింద రూ. 12 కోట్ల కు పైగా కుళాయి కనెక్షన్లు దేశప్రజలకు అందాయి. స్వచ్ఛ భారత్ కింద రూ. 11 కో ట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మితమైనాయి. ఉజ్వల కింద రూ. 9 కోట్లకు పైగా గృహాల వారు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లతో ప్రయోజనం పొందారు. పీఎం ఆవాస్ యోజన కింద రూ. 3 కోట్లకు పైగా ఇళ్లు మంజూరైనాయి. ఆయుష్మాన్ భారత్ కింద రూ. యాభై కోట్ల మంది భారతీయులు లబ్ధి పొందారు. కొవిడ్ మహమ్మారి సమయంలోనూ 'పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న' యోజ న కింద 80 కోట్లమంది ఉచిత రేషన్ పొందారు. ఇవన్నీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపిణీ అయ్యాయి. ఆధార్, మొబైల్ కనెక్టివిటీ వెన్నెముకగా ఆయా పథకాలలో అవాంఛనీయ మధ్యవర్తులకు అవకాశం లేకుండా పోయింది. సంక్షేమం అన్నది ఒక హక్కు ఆధారితంగా మారింది. అంత్యోదయ యోజన ప్రధాన భూమికగా- ఏ భారతీయుడు కూడా అభివృద్ధిలో వెనుకబడి ఉండకూడదన్నది ము ఖ్య లక్ష్యంగా నిలబడింది. పేదరికం, నిర్ల క్ష్యం సాధారణీకృతమైన భారతదేశంలో నిజంగానే వీటన్నింటినీ ఒక నాగరిక దిద్దుబాటు చర్యలుగా అభివర్ణించవలసిందే. దశాబ్దాలుగా ఆర్టికల్ 370 రద్దును చా లా సున్నితమైందిగానే కాక చాలా ప్రమాదకరమైంది గానూ పలువురు భావించా రు. కానీ, 2019 ఆగస్టు 5న ఆ సమీకరణం శాశ్వతంగా మారిపోయింది. జమ్మూ కశ్మీ ర్ ప్రత్యేక హోదాను శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా, చాలామంది హెచ్చరించిన హింసాత్మక తిరుగుబాటును ప్రేరే పించకుండా తొలగించడంలో మోదీ ప్ర భుత్వం విజయం సాధించింది. ఐదు సం వత్సరాల తర్వాత కశ్మీర్ విలీనం పూర్తయింది. పర్యాటకుల రాక రికార్డులను బద్ద లు కొట్టిందనే చెప్పాలి. పెట్టుబడులు ప్రా రంభమయ్యాయి. కానీ, దీన్నంతా చూడలేని ఉ గ్రవాదుల కళ్లు మండాయి. పహ ల్గాం హింసాకాండతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినంత పనైంది.

# సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలి

సిద్దిపేట జూన్ 24, (న్యూస్ పల్స్)గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించినచట్టాలు, సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను అధికారులు కల్పించాలనిరాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారుమంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ ల్యాండ్ మరియు అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల మరియు తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులలు, అధికారులు, ఎస్సి, ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి, ఎస్టీ లకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశీవద్య, రాజీవ్ యువశక్తి వంటి పథకాలను గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కొత్త డివిఎంసి కొత్త సభ్యుల ఎన్నికను గురించి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల గడ్డం వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనె సభ్యుల ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయించడం జరుగుతుందని హామిఇచ్చారు. నెలలో ఒకసారి నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి క్రిందిస్థాయి సిబ్బంది కాకుండా నేరుగా తహసీల్దార్, ఎస్ఐ లు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పక హజరుకావాలని, ఈ దిశగా అధికారులకు కలెక్టర్, సిపీ లు తగు ఆదేశాలను జారీ చేయాలని ఆదేశించారు. ఎడాదికి సంబంధించిన సివిల్ రైట్ డే కార్యక్రమానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గోనే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లాలో బెస్ట్అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, స్కూల్ లలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బుక్స్ అందించడంలో ఆలస్యం కాకుండా మరియు పిల్లలకు ఎలాంటి బేషజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి బెస్ట్ అవలేబ్ స్కూల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి తగు ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 2 సెట్ల యూనిఫాం లను ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒకటి మాత్రమే ఇవ్వగ, త్వరలో రెండవ యూనిఫాంకూడా అందించేలా చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 91.92 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు డిఈఓ ను, టీచర్లను అభినందించారు. ఎస్సీ,ఎస్టీ ల భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు గతంలోనే అధికారులకు తెలియజేయడం జరిగిందని, దానిపై అధికారులు విచారణ చేపట్టి సమగ్ర నివేదికను అందించాలని. ఎస్సీ, ఎస్టీ లపై దాడులు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని. సిద్దిపేట లో బంజారా భవన్ కొరకు నెలాఖరులోగా అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలు కమిషన్ కు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాద ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, లీలాదేవి, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అగ్రవాల్, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హామీద్, ఆర్డీవోలు, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, ఇన్స్పెక్టర్లు ఆయాశాఖల అధికారులు ఎస్సి, ఎస్టి సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో కమెండో.. సుప్రీంకోర్టు ఏమన్నదంటే..!



నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ కు చెందిన బ్లాక్ క్యాట్ కమెండో కు సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. భార్య హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అతడికి ఊరటనిచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. తాను బ్లాక్ క్యాట్ కమెండోనని, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో తాను పాల్గొన్నానని, కాబట్టి పోలీసుల ముందు సరెండర్ కావడం నుంచి తనకు మినహాయింపును ఇవ్వాలని కోరుతూ సదరు కమెండో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశాడు. ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఒక కమెండోగా ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనడం నేరాల నుంచి తప్పించుకునే శక్తులు ఇవ్వదని కోర్టు వ్యాఖ్యానించింది. కేసులో విచారణ కోసం లొంగిపోవాలని ఆదేశించింది. దాంతో లొంగిపోయేందుకు కొంత సమయం కావాలని కమెండో తరఫు న్యాయవాది కోర్టును కోరారు. అతడి అభ్యర్థన మేరకు కోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. భార్యను గొంతు నులిమి చంపిన కేసులో కమెండో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన నటుడు ఆమిర్ ఖాన్



ప్రముఖ సినీ నటుడు, నిర్మాత ఆమిర్ ఖాన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం తమ అధికారిక చీ ఖాతా ద్వారా వెల్లడించింది. ఆమిర్ ఖాన్ ఇటీవల 'సితారే జమీన్ పర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో థియేటర్‌లలో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమాను ఢిల్లీలో ఒలింపిక్ ఛాంపియన్‌ల కోసం ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయగా.. ఆమిర్ ఖాన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన రాష్ట్రపతిని కలుసుకున్నారు. ఈ సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా పాల్గొన్నారు.

## అస్తవ్యస్థం.. కొత్తగూడెం ప్రగతి మైదాన్

### "సండే బ్రిక్స్ ఛాలెంజ్" తర్వాత శుభ్రం చేయడం మరిచిన మున్సిపల్ అధికారులు ఇబ్బందులు పడుతున్న క్రీడాకారులు

కొత్తగూడెం అర్బన్, జూన్ 24 : నిర్వహణ లేమితో కొత్తగూడెం ప్రగతి మైదానం అస్తవ్యస్థంగా తయారైంది. ప్రగతి మైదానంలో గత ఆదివారం ఎంతో ఉత్సాహంగా "సండే బ్రిక్స్ ఛాలెంజ్" లో భాగంగా బ్రిక్స్ తయారు చేసే కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభ చాటారు. విజేతలకు కలెక్టర్ టీ షర్ట్ అందజేశారు. కార్యక్రమం విజయవంతం అయింది. సంబురాలు ముగిశాయి. కాగా మైదానం నిర్వహణను మాత్రం గాలికొదిలేశారు మున్సిపల్ అధికారులు. బ్రిక్స్ ఛాలెంజ్ పోటీకి అవసరమైన మట్టి, ఇసుక, సిమెంట్ తదితర సామగ్రి తీసుకువచ్చారు. పోటీ అనంతరం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వెళ్లిపోయారు. దీంతో ప్రగతి మైదాన్‌లో మట్టి, ఇసుకతో నింపిన బస్తాలు, ఖాళీ బస్తాలు ఎక్కడివక్కడే ఉన్నాయి. మైదానంలో ఎటు చూసినా ఇసుక, మట్టి, ఖాళీ బస్తాలే దర్శనమిస్తున్నాయి. దీంతో వివిధ క్రీడలు ఆడేందుకు, ప్రాక్టీస్ చేసుకునేందుకు మైదానానికి వచ్చే క్రీడాకారులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. సమన్వయంతో పనిచేసిన మున్సిపల్, పట్టణ పేదరిక నిర్మూలన, సెర్ప్, డీఆర్‌డీఏ విభాగాలు కార్యక్రమం తర్వాత మైదానంను శుభ్రం చేయాలనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు ఇసుక, మట్టి, ప్లాస్టిక్ సంచులు తొలగించి క్రీడాకారుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.



## ఎన్ఎఫ్‌బీఎస్ లబ్ధిదారులకు ఆర్థిక సాయం : తాసీల్దార్ కవిత



గరిడేపల్లి, జూన్ 24 : జాతీయ కుటుంబ ప్రయోజన పథకం లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పిస్తుందని గరిడేపల్లి మండల తాసీల్దార్ బండ కవిత తెలిపారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల వారై ఉండి కుటుంబాన్ని పోషిస్తున్న వారు ప్రమాదవశాత్తు గానీ, సహజంగా గానీ, అనారోగ్య రీత్యా గానీ, ఏ కారణం చేతనైనా మరణిస్తే రూ. 20 వేలు సాయం అందించబడుతుందని ఆమె తెలిపారు. బీపీఎల్ కార్డుతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో రెండు సంవత్సరాల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల ప్రాసెస్సింగ్ వేగవంతం చేయాలని ఇబ్బందిని ఆమె ఆదేశించారు.

## అసత్యపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి.. ఆంధ్రా నాయకుల చేతుల్లో తెలంగాణ హక్కులు : బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 24 : రాష్ట్రంలో ఆంధ్రా నాయకుల పెత్తనం నడుస్తుందని, తెలంగాణ నీళ్లను దోచుకునే కుట్రలు జరుగుతున్నయని దాంతో రాష్ట్రానికి, ప్రజలకు తీరని అన్యాయం జరగబోతుందని ప్రభుత్వం మొద్దునిద్ర వీడి కుట్రలను అడ్డుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని 40మంది లబ్దిదారులకు కేసీఆర్ సహకారంతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ హక్కులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రా నాయకుల చేతుల్లో పెడుతుందని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమైక్య పాలనలా రేవంత్‌రెడ్డి పరిపాలన ఉందన్నారు. ఎంతో శ్రమించి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు పేరిట పబ్బం గడుపుతూ ఆంధ్రా నాయకులకు వత్తాసు పలుకుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. అబద్దపు అసత్యపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవెర్చకుండా దాటవేస్తున్నరని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గాలికొదిలేసి ప్రజలకు నష్టం చేకూర్చుతున్నరన్నారు.



## కాల్పుల విరమణ ఒప్పందం.. మళ్లీ విమానాలు నడుపనున్న ఎయిర్ ఇండియా..

ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా వందలాది విమానాలు ప్రభావితమయ్యాయి. ఖతార్, బహ్రెయిన్‌తో సహా అనేక గల్ఫ్ దేశాలు ఎయిర్‌స్పేస్‌ను మూసివేశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ కాల్పుల విరమణపై అమెరికా కీలక ప్రకటన చేసింది. ఇరుదేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం జరిగిందని ప్రకటించగా.. ఇరుదేశాలు సైతం ధ్రువీకరించాయి. పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో ఎయిర్ ఇండియా విమానాలను తిరిగి ప్రారంభించనున్నది. ఎయిర్ ఇండియా విమానాలను మంగళవారం నుంచి క్రమంగా పునరుద్ధరించడం మొదలుపెట్టినట్లు ఓ ప్రకటనలో ఎయిర్ ఇండియా తెలిపింది. ఈ నెల 25 నుంచి చాలా విమాన కార్యకలాపాలు సాధారణంగా తిరిగి సాధారణ పరిస్థితికి చేరుతాయని పేర్కొంది. గతంలో రద్దు చేసిన, యూరప్‌కు బయలుదేరే విమానాలను సైతం క్రమంగా పునరుద్ధరిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. యూఎస్ ఈస్ట్ కోస్ట్, కెనడాకు సేవలు వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభిస్తామని చెప్పింది. కొన్ని విమానాలు ఆలస్యం, రద్దు అయ్యే అవకాశం ఉన్నప్పటికీ.. రూట్ ప్రభావం, విమాన ప్రయాణ సమయం పెరగడం వల్లనే ఈ సమస్య ఎదురైందని పేర్కొంది.

# మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

విజయవాడ, జూన్ 24,ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే, అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## వెలుగులోకి నిత్య పెళ్లి కూతురు కతలు

ఏలూరు, జూన్ 24 పెళ్లయి విడాకులు తీసుకున్నారా.. లేదా వివాహం కాలేదన్న డిప్రెషన్లో ఉన్నారా.. అయితే మీకు ఫోన్ ద్వారా కానీ, ఎవరైనా పెళ్లిళ్ల బ్రోకర్ల ద్వారా కానీ మీకు చక్కని అమ్మాయి ఉంది.. చాలా మంచిది.. చాలా అందంగా ఉంటుంది.. అంటూ చెబితే మీరు అమ్మాయి ఫోటోచూసి ఉబ్బితబ్బిబ్బయ్యి పోకండి.. ఇలా చాలా మందే ఇలా మోసపోయారు.. ఈ విషయం ఎవరో చెబితే పెద్ద విషయం కాదు కానీ స్వయంగా మోసపోయిన బాధితులే బాబోయ్ ఈ నిత్య పెళ్లి కూతురు వలలో పడి మోసపోయామని ఏకంగా జిల్లా ఎస్పీకే ఫిర్యాదు చేశారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారని ఇటీవలే పశ్చిమ గోదావరి జిల్లాలో కేసు నమోదయ్యింది.. అయితే ఈ కేసు విషయంలో న్యాయం కోరుతూ నిత్య పెళ్లికూతురిపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణరావుకు బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారుతమ లాంటి వారిని మోసం చేసి 12 పెళ్లిళు చేసుకుందని, ఆ తరువాత తమ వద్ద మొత్తం డబ్బు,బంగారం లాగేసి ఆపై సెక్షన్ 498 కేసులు పెట్టి వేధిస్తోందని వారంతా జిల్లా ఎస్పీ వద్ద వాపోయారు.. ఈ నిత్య పెళ్లికూతురు వలలో పడి మోసపోయిన తమకు న్యాయం చేయాలని వారు ఎస్పీకు విజ్ఞప్తి చేశారు..వైవాహిక జీవితంలో మనస్పర్థలు వచ్చో లేక మరే కారణం చేతనైనా విడిపోతే వారిలో చాలా మంది డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు.. సరిగ్గా ఈ నిత్య పెళ్లికూతురుకు వీళ్లే టార్గెట్‌గా మారుతున్నారని బాధితులు వాపోయారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారని, ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుని, బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారని బాధితులు గొల్లు మన్నారు.. ఇటీవల నిత్య పెళ్ళి కూతురు బేతి వీర దుర్గా నీలిమపై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బయటకు వచ్చని వారు చాలా తక్కువేనని, పరువు కోసం చాలా మంది బయటకు రాకపోవడంతో నిత్యపెళ్లికూతురు, ఆమె కుటుంబం ఇదే పనిగా పెట్టుకుని ఎంతో మంది జీవితాలతో ఆడుకుంటున్నారని వారు వాపోయారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

అనకాపల్లి,అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.వైజాగ్ నుండి అనకాపల్లి వెళ్తున్న లారీ ఒక కారును బలంగా ఢీ కొట్టింది. కారులో నలుగు రు వ్యక్తులు ఉండగా అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.లారీ బ్రేకులు ఫెయి ల్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలు స్తోంది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## చెంగల్ పేట్టు ఎక్స్ ప్రెస్ లో దోపిడి దొంగల హల్ చల్

అనంతపురం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కోమలి వద్ద రైలులో దోపిడీ జరిగింది. ముంబయి నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్ పట్టు ఎక్స్ప్రెస్ లో దోపిడీ దొంగలు హల్ చల్ చేసారు. ఎస్1, ఎస్2 బోగీల్లో ప్రయాణికుల నుంచి దోచుకున్నారు.

కోమలి వద్ద సిగ్నల్ వైర్లు కత్తిరించడంతో ఎక్స్ ప్రెస్ రైలు నిలిచింది. సిగ్నల్ చూపకపోవడంతో నిలిచిన రైలు బోగీల్లోకి దొంగలు చొరబడిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసిరు. అందినకాడికి దోచుకున్నారు.

## వైసీపీకి కలిసి రాని కాలం

గుంటూరు, జూన్ 24, వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన ఫుటేజీలు ఆధారంగా కల్పబుల్ హోమీసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు.జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

## లడ్డూ కష్టాలకు ఫుల్ స్టాప్...

తిరుమల, జూన్ 24,తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తులకు లడ్డూ కష్టాలు తొలగించేందుకు కియోస్క్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దర్శన టికెట్ లేదా ఆధార్ నెంబర్ ను కియోస్క్ మిషన్ లో ఎంటర్ చేసి అక్కడ కనిపించే క్యూఆర్ కోడ్ పై పేమెంట్ చేస్తే రసీదు వస్తుంది. అది తీసుకెళ్లి కౌంటర్ లో అందిస్తే లడ్డూలు పంపిణీ చేస్తారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుని భక్తుల సేవలు మరింత సులభతరం చేసే విధంగా టీటీడీ వినూత్న ఏర్పాట్లు చేసింది. తిరుమలలో లడ్డూ కౌంటర్ల వద్ద కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసింది. సాధారణంగా లడ్డూ ప్రసాదం కావాలంటే నేరుగా కౌంటర్ వద్దకు వెళ్లి ఆధార్ కార్డ్ లేదా దర్శన టికెట్లు చూపించి భక్తులు లడ్డూలు తీసుకునే వారు. అయితే, టీటీడీ నూతన విధానం తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా 5 కియోస్క్ మెషీన్లను లడ్డూ కౌంటర్ల దగ్గర ఏర్పాటు చేసింది.ఈ మెషిన్ లో భక్తులు తమ దర్శన టికెట్ టోకెన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వారికి క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని ఫోన్ లో స్కాన్ చేయడం ద్వారా పేమెంట్ చేయాలి. ఆ తర్వాత ఒక స్లిప్ వస్తుంది. దాన్ని కౌంటర్ లో చూపిస్తే లడ్డూలు ఇస్తారు. దర్శన టికెట్ లేని భక్తులు సైతం లడ్డూలను పొందొచ్చు. అలాంటి భక్తులు తమ ఆధార్ నెంబర్ ను కియోస్క్ మెషిన్ లో నమోదు చేసి రెండు లడ్డూలను పొందొచ్చు. ఈ కొత్త సిస్టమ్ ని టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ విధానం అన్నప్రసాదంలో ఉంది. డోనర్లు 99వేల రూపాయల వరకు నేరుగా డొనేషన్ చేసుకునే విధంగా ఇలాంటి కియోస్క్ మిషన్లు పెట్టింది.తాజాగా తిరుమల లడ్డూ కౌంటర్లలో కూడా కియోస్క్ మిషన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులు మరింత సులభతరంగా లడ్డూలు పొందే అవకాశం ఉందని టీటీడీ అంటోంది. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రస్తుతం 5 కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. భక్తులు వీటి ద్వారా లడ్డూలు పొందుతున్నారు. కొన్ని రోజుల పాటు దీన్ని పరిశీలన చేసి ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసే విధంగా టీటీడీ దృష్టి పెట్టింది. అన్నప్రసాదం కేంద్రంలో డొనేషన్లు సమర్పించడానికి, లడ్డూలు పొందడానికి కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసిన టీటీడీ త్వరలో గదులు పొందడానికి కూడా కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.






## ఏపీలో మరో నేషనల్ హైవేకు మహర్దశ

విజయవాడ, జూన్ 24, ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా 216హెచ్ జాతీయ రహదారికి మోక్షం కలిగింది. పెడన-లక్ష్మీపురం మధ్య 120.85 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని రూ.4245 కోట్లతో విస్తరించనున్నారు. ఈ హైవే గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు మీదుగా లక్ష్మీపురం వరకు వెళ్తుంది. ఈ హైవే వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు వాహనాల రద్దీ కూడా తగ్గుతుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలకు సంబంధించి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో మరో హైవేకు మోక్షం కలిగింది. 216హెచ్ జాతీయ రహదారిలో పెడన-లక్ష్మీపురం మధ్య విస్తరించనున్నారు. ఈ 216హెచ్ రహదారి 120.85 కి.మీ మేర నాలుగు వరుసలుగా రూ.4245 కోట్లు కేటాయించారు. ఈ హైవే విషయానికి వస్తే.. పెడన నుంచి మొదలై.. 'గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు, విసన్నపేట మీదుగా లక్ష్మీపురం' వరకు వెళ్తుంది. ఈ రహదారి విస్తరణ వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని.. అలాగే వాహనాల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు.ఈ నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 9 చోట్ల బైపాస్‌ను నిర్మించాలని ప్లాన్ చేశారు. గుడివాడలో 15.3 కిలోమీటర్ల మేర.. హనుమాన్‌జంక్షన్‌లో 12.5 కిలోమీటర్ల మేర.. గుడ్లవల్లేరులో 6.7 కిలోమీటర్ల మేర బైపాస్‌లు రానున్నాయి. అన్నవరంలో 2.9 కి.మీ మేర, పుట్టగుంటలో 2.4 కి.మీ చిన్న బైపాస్‌లు వస్తాయి. మొత్తం 54.6 కి.మీ మేర బైపాస్‌లు.. హనుమాన్ జంక్షన్‌లో రైల్వే లైన్ క్రాసింగ్ దగ్గర ఆర్వోబీ ప్లాన్ చేశారు. మరికొన్ని బ్రిడ్జిలు, కల్వర్టులు కూడా రానున్నాయి. ఈ మేరకు ఈ హైవేకు సంబంధించి అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ హైవేకు అన్ని అనుమతులు అయ్యాక పనులు మొదలవుతాయంటున్నారు అధికారులు. ఈ హైవే విస్తరణ కోసం 700 ఎకరాల భూమిని సేకరించాలని.. దీనికి రూ.500 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. రెవెన్యూ అధికారులు భూమి ధరలను లెక్కించి.. ఆ తర్వాత దాని ప్రకారం పరిహారం అందజేస్తారు.ఈ నేషనల్ హైవేతో తెలంగాణకు, మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం కూడా ఏర్పడుతుందని చెబుతున్నారు. ఖమ్మం నుంచి గ్రానైట్‌ను మచిలీపట్నం పోర్టుకు తరలించడం ఈజీగా ఉ ంటుందంటున్నారు. నూజివీడు మామిడి పండ్లను రవాణా అనుకూలంగా ఉంటుంది. ఈ హైవే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంగా వెళు తుంది.. దీంతో రాజధానికి కూడా జనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోతుందంటున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉంటుంది. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు కూడా ఉపయోగంగా ఉంటుంది. ఈ 216 హైవే?కు అనుసంధానంగా ఒంగోలు-కత్తిపూడి మధ్య ఆక్వా ఉత్పత్తులు, ఎగుమతులకు వీలుగా ఉంటుంది. డీపీఆర్ పూర్తి చేయడంతో అన్ని అనుమతులు రాగానే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.

## అమరగానం... ఏమైంది...


విశాఖపట్టణం, జూన్ 24, వైసీపీలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విపక్షాలపై ఒంటికాలు మీద లేచే గుడివాడ అమర్ నాథ్, ఇప్పుడు నోటికి అచితూచి పని చెబుతున్నారట. అసలు మీడియా ముందుకు రావడానికి కూడా ఇష్టపడట్లేదట. వైసీపీ ఘోర పరాజయం తర్వాత పార్టీ తరఫున మీడియా ముందుకు వచ్చి వాయిస్ వినిపించే అతి కొద్దిమంది నేతల్లో గుడివాడ ఒకరిగా ఉంటూ వచ్చారు.ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు, సమస్యలు, రాష్ట్రస్థాయి అంశాలపై కూడా గుడివాడ అమర్ విశాఖ నుంచే గళం వినిపించేవారు. అయితే కొద్ది రోజులుగా ఆయన పూర్తిగా సైలెంట్ అయ్యారు. అసలు పార్టీలో ఉన్నారా.? లేరా అన్నట్లుగా మారిపోయింది ఆయన తీరు. పార్టీతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న గుడివాడ తీరును చూసి ఆయన వెంట తిరిగే కొద్దిమంది నేతలే ఆశ్చర్యపోతున్నారట. సొంత పార్టీ నేతలే ఆయన సినిమా అయిపోయిందని చర్చించుకుంటున్నారట.పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తుడుగా చెప్పుకునే గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు పార్టీకి టచ్ మీ నాట్ అన్నట్లుగా ఉండటానికి కారణాలేంటనే దానిపై రాజకీయవర్గాలలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. దీని వెనుక అత్యంత బలమైన కారణాలే ఉన్నాయట. రెండున్నరేళ్ల పాటు మంత్రి పదవి అనుభవించిన గుడివాడ అమర్‌నాథ్ పార్టీ అధినేత జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన వర్గీయులే చెబుతున్నారు. తాను కోరుకున్న నియోజకవర్గానికి తనను ఇంచార్జ్‌గా నియమించలేదన్న అసంతృప్తి ఆయనలో బాగా పెరిగిపోయిందంటున్నారు. అందుకే అధినేత జగన్‌పై గుడివాడ అమర్ తీవ్ర అసహనంతో ఉన్నారని విశాఖ వైసీపీలో చర్చ జరుగుతోంది. అందుకే పార్టీ ఆఫీస్ ముఖం కూడా చూడటం లేదట గుడివాడ అమర్. ఇందుకు కారణం ఆయన కోరుకున్న విశాఖ నగర నియోజకవర్గ ఇంచార్జ్ పదవి దక్కకపోవడమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గత ఎన్నికల్లో గుడివాడ అమర్నాథ్ గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గాజువాక నుంచి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ గుడివాడ అమర్‌పై విజయం సాధించారు. దీంతో ఆయన ఏకంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే గుడివాడ అమర్ విశాఖలో వాలిపోయారు. విశాఖ నగర పరిధిలో ఏదో ఒక నియోజకవర్గాన్ని తనకు అప్పగిస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ జగన్ మాత్రం గుడివాడకు విశాఖ నగరం, రూరల్ కూడా కాకుండా చోడవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. దీంతో గుడివాడ తీవ్ర అసంతృప్తికి గురయ్యారట. అక్కడితో ఆగకుండా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా గుడివాడను పీకేశారు జగన్. ఇది తనకు పొమ్మనలేక పొగపెట్టినట్లేనని భావిస్తున్నారట అమర్. 2019 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రిగా ఉన్న ఆయనను ఆ నియోజకవర్గ నుంచి తప్పించి చివరి నిమిషంలో గాజువాక టికెట్ ఇవ్వడమే అవమానంగా ఫీల్ అవుతుంటే..ఎన్నికల తర్వాత గాజువాక ఇంచార్జ్ గానైనా కొనసాగించకుండా, జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు కూడా లేకుండా చేయడంతో..తీవ్ర నిరాశలో ఉన్నారట గుడివాడ.అందుకే పార్టీకీ, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సైలెంటైపోయారని టాక్ వినిపిస్తోంది. మంత్రిగా ఉన్నప్పుడు సీనియర్లను కూడా లెక్కచేయకపోవడం, తనంతటి వాడే పార్టీలో లేడు అన్నట్లుగా బిహేవ్ చేయడంతోనే..గుడివాడకు గ్రౌండ్ పాలిటిక్స్ తెలుసొచ్చేలా చేయడానికే పార్టీ స్కెచ్ వేసిందని అంటున్నారు. అసంతృప్తిలో ఉన్నప్పటికీ మళ్లీ పాత రోజులు వస్తాయని గంపెడు ఆశలతో ఎదురు చేస్తున్నారట గుడివాడ. ఆయన ఆశలు నెరవేరుతాయో లేదో చూడాలి మరి.

## నేడు అమావాస్య సందర్భంగా కార్యసిద్ధి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు..



విభారే న్యూస్ జూన్ 24 కర్నూలు జిల్లా ప్రతినిధి.. 25-06-2025 బుధవారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి శత్రు నివారణ, బాలగ్రహ దోష నివారణ, శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం, యశో ,ధైర్యం, కార్యసిద్ధి,కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును. పూజలో పాల్గొన్న భక్తులకు ఆంజనేయ స్వామి డాలరు సింధూరం ప్రసాదంగా ఇవ్వబడును.రుసుము 250-/గుమ్మడికాయ -300/- సంప్రదించవలసిన నెం. అశోక్కుమారాచార్యులు. 9032577369. దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్. 8896123777.ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు. 08518-234388.


## నేడు అమావాస్య సందర్భంగా సూర్య దేవాలయంలో ప్రత్యేక చండీ హోమం...



విభారే న్యూస్ జూన్ 24 కర్నూలు జిల్లా ప్రతినిధి..నేడు అమావాస్య సందర్బంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంలకు నవగ్రహ, లక్ష్మి గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును. ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శత్రు, రుణ, రోగ, బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది. అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది. హోమం ప్రధానంగా4000/ సంకల్పం:-116/- సంప్రదించ వలసిన నెం :- లక్ష్మి నరసింహ శర్మ :- 8008774086 దేవాలయంఫోన్పేగూగుల్పే నెంబరు..8896123777 .ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388.

## జూన్ 26 నుండి జూలై 4వ తేదీ వరకు సూర్యదేవాలయంలో వారాహీ నవరాత్రులు

విభారే న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి జూన్ 24..26.06.2025 గురువారం నుండి 04-07-2025 శుక్రవారం వరకు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహాగౌరీ అమ్మవారి (ఆషాఢ మాస) వారాహీ నవరాత్రులు (గుప్త నవరాత్రులు) జరుగును. ఈ వారాహీ అమ్మవారు శ్రీ లలితా మహాత్రిపుర సుందరి దేవి యొక్క సర్వ సైన్య అధ్యక్షురాలు. ఈ దేవిని వార్తాళి దండనాథ, పంచమి మొదలైన నామాలతో అర్చిస్తారు. ఈ వారాహీ అమ్మవారు శ్రీలలితా దేవి యొక్క ఆజ్ఞాచక్ర స్థానం నుండి ఆవిర్భవించినది. ఆషాఢ మాసంలో ఈ వారాహీ అమ్మవారి ఆరాధన వలన భక్తులకు గొప్ప రక్షణ శక్తి లభిస్తుంది. ఈమె యొక్క అనుష్ఠానం, అర్చన, హోమాల వలన జీవితంలో ఎదురైయ్యే సమస్త కష్ట, నష్టాలు శత్రు, రుణ, రోగ బాధలు, న్యాయసంబంధ, భూసంబంధ సమస్యలు తొలిగిపోతాయి. అమ్మవారు గొప్ప క్రియాశక్తి స్వరూపిణి కావున పాడి పంటలను సమృద్ధిగా అనుగ్రహిస్తుంది. ఈ అమ్మవారి అర్చన అనుష్ఠానము రాత్రి సమయములో చేయుట సంప్రదాయం శ్రీ విద్యా సంప్రదాయంలో అమ్మవారి, అర్చన అనుష్ఠానమునకు విశేష స్థానము ఇవ్వబడినది. కావున భక్తులు నవరాత్రులలో పాల్గొని అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరు.ఈ తొమ్మిది రోజులు ఉదయం 9.30 గం లకు లలితా సహస్ర నామార్చన రాత్రి 6.30 నుండి 8.00 గం ల వరకు వారాహీ సహస్ర నామార్చన జరుగును. 9 రోజుల పూజకు- 300/-.04-07-2025 శుక్రవారం రోజున వారాహీ నవరాత్రుల ముగింపు సందర్భంగా సాయంకాలం 5:30 గం"లకు అంగ,ఉపాంగ, ప్రత్యంగ,దేవత సహిత, వారాహి,మూలమంత్ర,హోమ సహిత,వారాహీ, సహస్రనామ,హోమము జరపబడును.వారాహీ హోమం ప్రధానంగా-4000/-హోమ సంకల్పం-116/-సంప్రదించవలసిన నెం.డి.లక్ష్మినరసింహ శర్మ..8008774086.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్. 8896123777.ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388..



## ఆర్పి రమాదేవి అవినీతిపై విచారణ చేపట్టండి.... బిఎస్ఎఫ్



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జూన్ 23 పొదుపు సంఘాలలో అక్రమాలకు పాల్పడుతూ పేద బడుగు బలహీన వర్గాల మహిళల సొమ్మును స్వాహా చేస్తున్న ఆర్పి రమాదేవి అవినీతిపై విచారణ చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట విజయభాస్కర్ డిమాండ్ చేశారు. ఆమెరకు మంగళవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట పొదుపు మహిళలు ఆందోళన చేపట్టారు .ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ పట్టణంలోని మయూరి పొదుపు సంఘానికి సంబంధించి న రెండు వాయిదాల డబ్బు ?1,40,000 లను గత సంవత్సరం కిందట బ్యాంకుకు చెల్లించకుండా సొంత ఖర్చులకు వాడుకుందని ,మహిళలు ప్రశ్నించడంతో తిరిగి ఆ సొమ్మును బ్యాంకులో జమ చేసిందని తెలిపారు .ఇదివరకే మెప్మా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఆర్ పి రమాదేవి పై చర్యలు ఏమి తీసుకోలేదని అందుకే తాము ఆందోళన బాట పట్టామన్నారు .మయూరి గ్రూపుకు సంబంధించి గత లోన్ లో కూడా ఈ తరహా లోనే రెండు వాయిదాల సొమ్మును రమాదేవి కా జేసిందని ఆయన ఆరోపించారు. ఏళ్ల తరబడి ఆర్పి గా కొనసాగుతున్న రమాదేవి పై నిత్యం ఈ తరహా వివాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ ఆమెపై మెప్మా అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో మర్మమేమిటో వారికే తెలియాలి అన్నారు. అవినీతి అక్రమాలను ప్రశ్నించిన మయూరి పొదుపు సంఘాన్ని డిఫాల్ట్ గ్రూపుగా చేస్తామంటూ బెదిరించడం అన్యామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పొదుపు లీడర్ గా కొనసాగుతున్న సచివాలయ ఉద్యోగిని లలితను వెంటనే గ్రూప్ లీడర్ గా తొలగించాలని వారు కోరారు .ఇప్పటికైనా అధికారులు ఆర్పి రమాదేవి అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు .అనంతరం మెప్మా అధికారులకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివన్న దొరపల్లె శ్రీను రామ్ మద్దిలేటి గుడ్ల సురేష్ పొదుపు మహిళలు పాల్గొన్నారు.


## రపా రపా నరుకడం మీ కార్యకర్త హత్యతోనే ప్రారంభించావా :జగన్ ను ప్రశ్నించిన సోమిశెట్టి

కర్నూలు స్వాతికిరణం ప్రతినిధి :-వై.యస్. జగన్మోహన్రెడ్డి కార్యకర్తల అభివష్టం రపా రపా నరకడం అనే సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కంకణ బద్దులై ఉన్నట్లు కనిపిస్తుందనీ ఇటీవల తన కారుకింద తొక్కించుకుంటూ సింగయ్య అనే వ్యక్తి ప్రాణాన్ని బలిగొన్న సంగటనతో జగన్ తన నరమేదాన్ని ప్రారంభించారనీ కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, బి.జె.పి. జనసేన కూటమి ప్రభుత్వం గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో తూ.చ. తప్పకుండా అమలు చేస్తూ, ప్రజల మద్దతుతో ముందుకు వెల్తుంటే దానిని జీర్ణించుకోలేక వై.యస్., జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో ఎలాగైనా శ్రీ చంద్రబాబునాయుడు గారిని అడ్డుకోవాలన్న దురదుద్దేశంతో అలజడులు సృష్టించి, అల్లర్లు చేయించి శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చేయాలని కుటిలత్వంతో ఉన్నారనీ, ఇటీవల వారు అనతంపురం, ఒంగోలు, పల్నాడు జిల్లాల పర్యటనలకు వెళ్లి సందర్భంలో జరిగిన సంఘటనలే ఇందుకు నిదర్శనమనీ గుర్తుచేశారు.గత 18వ తేదీన పల్నాడు జిల్లా, సత్తెనపల్లె నియోజకవర్గం, రెంటపాల్ల పర్యటన సందర్బంగా జగన్ వారి అల్లరి మూకులు చేసిన అరాచకాలు అన్నీ, ఇన్ని కాదనీ, వారు చేసిన నిర్వాహకం వల్ల వెంగళాయపల్లెకు చెందిన ఒక దళిత వ్యక్తి సింగయ్య జగన్ కారు టైర్లకింద పడి మరణించారనీ, అయినా జగన్ ఏమాత్రం పట్టించుకో కపోవడం వారికి మానవత్వమనేది లేదనీ స్పష్టమైందనీ వివరించారు. వారి పార్టీకి చెందిన కార్యకర్త మృతి చెందితే కనీసం పట్టించుకోకపోవడం వారి కార్యకర్తల దుర్మార్గమైన పొగడ్తలకు ఉబ్బి తబ్బిబై వెల్లడం చూస్తే ఎప్పుడో సంవత్సరం క్రితం మరణించిన ఒక రౌడీషీటర్ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరమార్శించడానికే



ప్రాధాన్యతనిచ్చారంటే వారి శవరాజకీయాలు ఎంతగా దిగజారాయో తేటతెల్లమయ్యాయనీ అన్నారు. ఏ నాయకుడైనా ప్రజల వద్దకు వచ్చినప్పుడు కాన్వాయితో వస్తే ప్రజలకు అసౌకర్యము లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని వెలతారనీ, అయితే జగన్మోహన్రెడ్డి మాత్రం తన గంజాయి, డ్రగ్స్,,, తాగుబోతు బ్యాచీలను, రౌడీమూకలను వెనకేసుకొని వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, అల్లర్లు, అలజడులు సృష్టించి అమాయకులను బలిగొంటున్నారనీ, పోలీసులను కూడా లెక్కచేయకుండా చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారనీ ఇలాంటి వారిని క్షమించరాదనీ తెలిపారు.ఇటీవల వైజాగ్ లో యోగాంధ్ర కార్యక్రమానికి దేశ ప్రదాని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, మంత్రులు, ప్రజలు విరివిరిగా పాల్గొన్నారు. దాదాపు 3 లక్షల మందికి పైగా పాల్గొంటే అదికూడా వై.యస్.ఆర్.సి.పి. నాయకులకు కనిపించలేదనీ వారు అట్టర్ ప్లాప్ అయ్యిందనీ తప్పుడు ప్రచారం చేశారంటే వారు కళ్లుండి చూడలేని కబోదులై ఉంటారనీ వారి ప్రచారాన్ని బట్టి తెలుస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు ఒకటే విజ్ఞప్తిచేస్తున్నా. అను నిత్యం ప్రజల రక్తాన్ని కళ్ల చూస్తున్న వై.సి.పి. నాసయకులు మీ మద్యకు వస్తే ముఖ్యంగా జగన్మోహన్రెడ్డి మీ దగ్గరకు వస్తే రాళ్లతో, చీపుర్లతో బుద్ది చెప్పాలనీ పిలుపునిస్తున్నా. రాయలసీమ వాసి అయిన జగన్ రాయలసీమ ప్రాంత ప్రజలకే తలవంపులుతెస్తున్నారనీ, చెప్పుకోవడానికే సిగ్గుగా ఉందనీ అన్నారు.

## మల్లన్న ఉచిత స్పర్శదర్శనం పునఃప్రారంభం



శ్రీశైలం జూన్ 24 భక్తుల సౌకర్యార్థం జూలై నుంచి మల్లన్న ఉచిత స్పర్శదర్శనం పునః ప్రారంభం గతంలో వలనే మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉచిత స్పర్శదర్శనం స్పర్శదర్శనానికి సంప్రదాయ వస్త్రధారణ తప్పని సరి ఉచిత స్పర్శదర్శనానికి టోకన్ల జారీ భక్తుల సౌకర్యార్థం జూలై 1వ తేదీ నుంచి శ్రీస్వామివార్ల ఉచిత స్పర్శదర్శనం పునఃప్రారంభించబడుతుంది. గతంలో వలనే వారంలో నాలుగురోజులపాటు అనగా మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఈ ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. ఈ రోజులలో 2 గంటల పాటు అనగా మధ్యాహ్నం గం. 1.45 ల నుంచి 3.45ల వరకు ఈ ఉచిత స్పర్శదర్శనం కొనసాగుతుంది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ శ్రీ మల్లికార్జునస్వామివారిని స్వయంగా స్పర్శించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలనే ప్రతీ భక్తుడి కోరికకు అనుగుణంగా ఈ ఉచిత స్పర్శదర్శన సౌకర్యం పునః ప్రారంభించడం జరుగుతోందన్నారు. సామాన్య భక్తులు ఎటువంటి రుసుమును చెల్లించకుండా ఉచితంగా శ్రీస్వామివారి స్పర్శదర్శనం చేసుకునేందుకు ఈ అవకాశం కల్పించడుతోందన్నారు. ఉచిత స్పర్శదర్శనంలో కూడా జవాబుదారీతనం మరియు పారదర్శకత కోసం కొత్తగా టోకన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఉచిత దర్శనం కోసం ఏరోజుకారోజు కౌంటర్ల ద్వారా టోకన్లను జారీ చేయబడుతాయన్నారు. ఈ కంప్యూటరైజుడు టోకన్లలో, భక్తుని పేరు, ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబరును నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ టోకన్లను ఉచిత దర్శనం ప్రవేశద్వారం వద్ద గల స్కాంగ్ ద్వారా తనిఖీ చేసి భక్తులను ఉచిత స్పర్శదర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని బట్టి రోజుకు 1000 నుంచి 1200 టోకన్లు జారీ చేయబడుతాయన్నారు. టోకన్లు పొందిన భక్తులు మాత్రమే ఉచిత స్పర్శదర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. కావున ఉచిత స్పర్శదర్శనాన్ని పొందగోరే భక్తులు తప్పనిసరిగా ఈ ఉచిత టోకన్లను పొందవలసి వుంటుందన్నారు. ఈ ఉచిత స్పర్శదర్శన సమయంలో రూ.300/-లు మరియు రూ. 150/-లతో గల అలంకార దర్శన కౌంటర్లు మరియు క్యూలైన్లు నిలుపుదల చేయబడుతాయన్నారు. ఉచిత దర్శనం భక్తులను కేవలం ఉచిత దర్శన క్యూలైన్ ద్వారా మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ఉచిత స్పర్శదర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులతో రావలసివుంటుందన్నారు. అదేవిధంగా పురుషులు తెల్ల పంచ మరియు మెడలో తెల్లకండువాను, ధరించవలసివుంటుందన్నారు. కాగా గతంలో వలనే భక్తులరద్దీ కారణంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాదిమహోత్సవాలు, దసరా మహోత్సవాలు, శ్రావణమాసం, కార్తికమాసం మరియు ప్రభుత్వ సెలవురోజులలో ఈ ఉచిత స్పర్శదర్శనానికి అవకాశం ఉండదు. సదరు సమాచారమును ఎప్పటికప్పుడు ముందస్తుగా తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా గతంలో ఉన్నట్లుగానే ఎప్పుడైనా ఊహించని విధంగా అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసిన సందర్భంలో కూడా ఈ స్పర్శదర్శనం నిలుపుదల చేయబడుతుంది.

## ఎంపీ బస్తిపాటి నాగరాజు ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేసి ఏడాదైన సందర్బంగా వేడుకలు



కర్నూలు -కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేసి ఏడాదైన సందర్బంగా జిల్లాలో ని పలు చోట్ల టిడిపి నాయకులు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు... కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేసారు...ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల వారు ఆధరించడంతోనే తాను ఎంపీగా గెలుపొందానని, తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎప్పటికి రుణ పడి ఉంటానన్నారు.. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, విద్యాసంస్థల అధినేత చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు..

### కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పీఠం తమ వారికే కేటాయించుకునేందుకు ఎంపీ ముమ్మర ప్రయత్నాలు ...చైర్మన్ పదవిని సుజాతకు ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు ని కలిసిన ఎంపీ



కర్నూలు స్వాతి కిరణం ప్రతినిధి:- కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని తాను ప్రతిపాధించిన వారికే ఇప్పించుకోవడానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు...కర్నూలు నగరంలోని 40 వ మున్సిపల్ వార్డు టిడిపి ఇంచార్జి కురువ చంద్రశేఖర్ సతీమణి సుజాత పేరును ఆయన ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే...అయితే చైర్మన్ పదవి రేసులో పలువురు పోటీ పడుతున్న తరుణంలో మార్కెట్ చైర్మన్ పదవిని ఎలాగైనా సుజాతకు వచ్చేలా ఎంపీ నాగరాజు ప్రయత్నలు సాగిస్తు న్నారు... ఈ క్రమంలోనే సుజాత భర్త చంద్రశేఖర్తో కలిసి ఎంపీ విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడుని కలిశారు...ఈ సందర్బంగా మార్కెట్ చైర్మన్ పదవిని సుజాతకు మంత్రిని ఎంపీ నాగరాజు కోరారు...

## అతిసార వ్యాధి నుండి పిల్లల్ని కాపాడుదాం



కర్నూలు స్వాతికిరణం హాస్పిటల్ :- కల్లూరు మండలం పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్.రఘు అతిసార వ్యాధి నుండి పిల్లల్ని కాపాడుదాం అనే నినాదంతో స్టాప్ డయేరియా గొడపత్రికను ఆవిష్కరించినారు. అనంతరం విద్యార్థులకు అతిసార వ్యాధి గురించి అవగాహన కల్పించినారు, వంట గదిలో ఆహార పదార్థాలపైనా ,కోసిన పండ్లు,కూరగాయల ముక్కలపైనా దుమ్ము,ధూళి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,ఆరోగ్యవంతులు మాత్రమే వంట చేయాలి, మలవిసర్జన తరువాత భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. నీటి కాలుష్యం,ఆహార కాలుష్యం,మురికి చేతుల వలన చిన్న పిల్లల్లో విరేచనాలు కలుగుతాయని తెలిపారు. చిన్నారుల్లో అతిసార లక్షణాలు కనిపిస్తే తీసుకోవలసిన తక్షణ చర్యలను వివరించినారు.ఈ కార్యక్రమములో హెడ్ మాస్టర్ సుధాకర్,టీచర్ రుక్మిణీ, సామాజిక ఆరోగ్య అధికారి హిమబిందు,ఆరోగ్యకార్యకర్త జయకుమారి,ఆషా కార్యకర్తలు వెంకటేశ్వరమ్మ,రజని ,సులోచన మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## వికలాంగులకు, సీనియర్ సిటిజెన్లకు మూల్యాంకన శిబిరాలు

. - ఆత్మకూరు: వికలాంగులు, సీనియర్ సిటిజన్లు మూల్యాంకన శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 26.06.2025 నుంచి 15.07.2025 వరకు ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో భారత ప్రభుత్వము వికలాంగులకు, సీనియర్ సిటిజన్లకు వివిధ సహాయాలు, ఉపకరణాలు, వివిధ సహాయ పరికరాలు ఉచితంగా అందించడం కోసం మూల్యాంకన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190